# కిన్నెరసాని లో పుట్టి ట్రయల్ రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ (రూరల్), నవంబర్ 16, (ప్రజా జ్యోతి):**

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా కిన్నెరసాని ప్రాజెక్ట్ నందు శనివారం నాడు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కిన్నెరసాని ప్రాజెక్ట్ కుడి కాలువలో పుట్టి ద్వారా పర్యాటకులను ఆకర్షించే విధంగా పుట్టిలో

మిగతా 2 లో...





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 17 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 6








# ఆ పాఠశాల... అదుర్స్...

2 లో..

- జగదీశ్ కాలనీ పాఠశాలలో 132 మంది విద్యార్థులు
- మండలంలోనే అత్యధిక పిల్లలు కలిగిన బడిగా పేరు
- నాణ్యమైన బోధన.. అత్యాధునిక వసతులు
- ఆదర్శంగా నిలుస్తున్న సర్కారు స్కూల్

ప్రభుత్వ పాఠశాలలంటే చిన్న చూపు చూసే రోజులివి.. సర్కారు బడికి పిల్లలను పంపాలంటే తల్లిదండ్రులు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారు.. కానీ ఇందుకు భిన్నంగా జగదీశ్ కాలనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల. నాణ్యమైన బోధన, అత్యాధునిక వసతులు.. సమస్యలు లేకపోవడం ఆ స్కూల్ ప్రత్యేకత.. దీంతో తల్లిదండ్రులకు పాఠశాల పై నమ్మకం కుదిరింది. ఇంకేముంది విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వచ్చింది..

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

# ఘోర రోడ్డు ప్రమాదం... తండ్రి కొడుకులు మృతి



2 లో...

# మావోయిస్టు ఇలాఖా.... పోలీసు తడాఖా..

- మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ
- అబుజ్మాడ్ అడవుల్లో ఘటన
- ఐదుగురు మావోయిస్టుల మృతి
- మృతి చెందిన వారిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు
- ఇరువురు జవాన్లకు స్వల్ప గాయాలు.





2 లో...

## కిన్నెరసానిలో పుట్టి ట్రయల్ రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





(మొదటి పేజీ తరువాయి...)

ప్రయాణించి కలెక్టర్ ట్రైల్ రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిలో ప్రయాణించడం ద్వారా పర్యాటకులకు మంచి అనుభూతి కలుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వీక్షిస్తూ పర్యాటకులు ఈ పుట్టి ప్రయాణం చేయడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం మరియు కిన్నెరసాని అందాలను పర్యాటకులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మత్స్యకారులు వీటిని నడిపించడం ద్వారా వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని తెలిపారు.కిన్నెరసాని నీ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.కిన్నెరసాని ప్రాజెక్టు పర్యటనకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా పుట్టిలో ప్రయాణించిన కలెక్టర్ అధికారులకు పర్యాటకులకు భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు చేశారు. అతి త్వరలో లబ్ధిదారులను ఎంపిక చేసి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు.ప్రాజెక్టు పార్కు నందు చేయవలసిన అభివృద్ధి పనులు,పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం...



**చంద్రుగొండ ,నవంబర్ 16( ప్రజా జ్యోతి ):** చంద్రుగొండ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం లో తండ్రి కొడుకులు మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.కొత్తగూడెం నుండి తిరువూరు వైపు ద్విచక్ర వాహనంపై చిలుమూరు సతీష్‌కుమార్( 50) భార్య లక్ష్మి హిమబిందు కుమారుడు సతీష్‌కుమార్ శర్మ( 13 )తో కలిసి వెళుతుండగా తిప్పనపల్లి శివారు లో ఆగి ఉన్న ట్రాక్టర్ను ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో తండ్రి కొడుకులు అక్కడికక్కడే చెందారు. భార్య హిమబిందుకు తీవ్ర గాయలై పరిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను వెంటనే కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు, చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న చేరుకొని సహాయక చర్యలు చేపట్టి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించి విచారణ చేపట్టారు. మృతుడు ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండలం కొత్తపాలెం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పురోహితులుగా విధులు నిర్వహిస్తున్నారు.

# ఆ పాఠశాల 'అదుర్స్'





**భద్రాచలం,16నవంబర్ (ప్రజాజ్యోతి ):** మండలంలోని జగదీశ్ కాలనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆదర్శంగా నిలుస్తోంది.. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా సౌకర్యాలు.. నాణ్యమైన విద్య అందిస్తుండటంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు 132 మంది విద్యార్థులు ఉన్నారు. మండలంలోనే అత్య ధిక పిల్లలు కలిగిన పాఠశాలగా పేరు తెచ్చుకుంది. ఒకటో తరగతిలో 9 మంది విద్యార్థులు, 2వ తరగ తిలో 26 మంది, 3వ తరగతిలో 25 మంది, 4వ తర గతిలో 27మంది, 5వ తరగతిలో 16 మంది,ఆరవ తరగతిలో 16,7 వ తరగతిలో 13 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలలో దాదాపు అన్ని వస తులు ఉన్నాయి. తాగునీరు, మరుగుదొడ్లు, చక్కటి భవనం, వంట గది, డిజిటల్ తరగతి,తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చునేందుకు అత్యాధునిక బల్లలు ఇలా ఎన్నో వసతులు ఉన్నాయి. ఇక చదువు విషయానికి వస్తే.. ఏడు తరగతులకు పదిమంది ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రతి పిరియడ్లో ఒక ఉపాధ్యాయుడు ఉంటారు . చక్కటి బోధన అందుతోందని విద్యార్థులు తెలిపారు. ఇటీవల కాలంలో పాఠశాలకు జిల్లా ,మండల విద్యాధికారులు పరిశీలించి నాణ్యమైన విద్యనందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రాజశ్రీనివాస్ తో పాటు పాఠశాల సిబ్బందిని అభినందించారు.

### అందరి సహకారంతోనే..

విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలను విజయవంతంగా నడుపుతున్నాం. ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థులను మాన్పించి ఈ పాఠశాలలో చేర్పిస్తున్నారు. ఏడు తరగతులకు పదిమంది ఉపాధ్యాయులు ఉన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నాం. పిల్లలకు అర్థమయ్యేలా పాఠాలు చెబుతున్నాం. ఈ కారణంగా విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది.



**రాజశ్రీనివాస్,**
ప్రధానోపాధ్యాయుడు

# మావోయిస్టు ఇలాఖా....
# పోలీసు తడాఖా..




**చర్ల, నవంబర్ 16:( ప్రజా జ్యోతి )** చత్తీస్గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ కాకేర్ జిల్లాల, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతమైన సోంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల దట్టమైన దండకారణ్య అటవీ ప్రాంతం అబూజ్మడ్ అడవుల్లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ ఛత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన నార్త్ అబుజామడ్ ప్రాంతంలో మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు అభయ్ మరియు మావోయిస్టులు, మావోయిస్టు ముఖ్యనేతల ఉనికి గురించి సమాచారం అందుకున్న, జాయింట్ పోలీసు బృందం చతిస్గడ్, మహారాష్ట్రకు చెందిన భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ కు బయలుదేరింది. శనివారం ఉదయం 8 గంటల నుండి మావోయిస్టుల, ఉమ్మడి పోలీసు పార్టీ డి ఆర్ జి , ఎస్ టి ఎఫ్, మరియు బి ఎస్ ఎఫ్, మధ్య జరిగిన ఎదురు కాల్పులు జరిగినట్లు కాల్పుల అనంతరం శోధనలో , 5 మంది నక్సలైట్ల మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతి చెందిన వారిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నట్లు, నక్సలైట్ల వద్ద నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజి సుందర్రాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్కౌంటర్లో మావోయిస్టులతో పాటు ఇద్దరు సైనికులు గాయపడ్డారు, వారి పరిస్థితి సాధారణంగా ఉండడంతో గాయపడిన ఇద్దరు సైనికులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

### అతి వేగంగా వెళుతున్న కారు, అదుపుతప్పి సింగరేణి వాహనాన్ని ఢీ కొట్టింది

**టేకులపల్లి, నవంబర్16,ప్రజాజ్యోతి:**

అతివేగంగా వెళుతున్న కారు అదుపు తప్పిసింగరేణివాహనాన్నిఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ కు చెందిన రోహిత్, కిరణ్, కీర్తి, ప్రవళిక, దీప్తి కలిసి హైద్రాబాద్ నుంచి భద్రాచలం వెళ్తున్నారు . మండల పరిధిలోని వెంకట్యాతండా మూలమలుపు వద్దఎదురుగావస్తున్న సింగరేణి వాహనాన్ని అతివేగంతో ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న వీరందరికీ తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ రోహిత్ పరిస్థితి విషమంగా ఉంది. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.









# కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇంచార్జ్ గా గోచికొండ

**ఇల్లందు, నవంబర్ 16, ప్రజాజ్యోతి:**




ఐఎన్టియూసి అనుబంధ సింగరేణికోల్‌మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇల్లందు ఇం చార్జ్ గా గోచి కొండ సత్యనారాయణను శనివారంఐఎన్టియూసి సెక్రటరీజనరల్‌బి.జనక్‌ప్రసాద్ నియమించారు. ఈనెల 14 న గోదావరి ఖనిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సింగరేణిలోకాంట్రాక్టుఅండ్ఔట్ సోర్సింగ్ కార్మికులహక్కులసాధనకోసం గతనెలయూనియన్‌స్థాపించడంజరిగింది. ఈసందర్భంగాగోచికొండసత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అసంఘటిత కార్మిక సంఘం, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇల్లందు ఏరియాకు ఇంచార్జ్ గా నియమించినందుకు జనక్ ప్రసాద్, ధర్మపురి లకు కృతజ్ఞతలు తెలిపారు. అసంఘటిత కార్మిక సంఘాన్ని ఇల్లందులో బలోపేతం చేసే విధంగా నావంతు కృషి చేస్తానని, కార్మికులు ఎలాంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అదేవిదంగా తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### ★ చెక్కులు పంచుతున్న ఎమ్మెల్యే కోరం

### ★ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి ఎజెండా

**టేకులపల్లి, నవంబర్16,ప్రజాజ్యోతి:**




మండల కేంద్రంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టేకులపల్లి మండలాలకు చెందిన 64 మంది లబ్ధిదారులకు 65 లక్షల50 వేల రూపాయల కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీచేశారు.అనంతరంఎమ్మెల్యేమాట్లాడుతూకాంగ్రెస్‌ప్రభుత్వంఅంటేఅభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతున్న పార్టీ దమ్మున్న కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్‌ప్రభుత్వలక్ష్యమని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. రైతులను ఉన్నత స్థాయిలో ప్రత్యామ్నాయ పంటలను ఉన్నతాధికారులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతు లాభాల బాటలో పైనుంచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని వారు తెలిపారు. కానీ బిఆర్ఎస్ పార్టీ వారికి తోచినది,వారు అనుకున్నవన్నీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలలో మన్నలు పొందాలని విషపూరితమైన రాజకీయలు చేస్తుందని వారు తెలిపారు. అధికారంలో ఉన్న, లేకున్నా పేద బడుగు, బలహీనవర్గాల.రైతులకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో,ఎంపీడీవో,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవ,ఇది గణేష్,మోకాళ్ళ పోషాలు,భూక్య సర్దార్,బానోత్ రవి, ఇస్లావత్ రెడ్డి నాయక్,సామినేని సాయి,రేఖశివాజీ,అజ్మీరాశివ,బొడ్డు అశోక్, మధురెడ్డి, శంకర్ నాయక్, శ్రీనివాస్,సుదీప్, హనుమంతు, రవీందర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంటీన్ ను ప్రారంభించిన జియం




**ఇల్లందు, నవంబర్ 16, ప్రజాజ్యోతి:**

సింగరేణిసంస్థఇల్లందుఏరియాలోనిహాస్పిటల్‌నందునూతనంగాఏర్పాటు చేసిన జియం ఆఫీసు క్యాంటీన్ ను శనివారం ఏరియా జియం జాన్ ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగానే ఉద్యోగులకు రుచికరమైన, పౌష్టిక, నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంటీన్ ను జియం కార్యాలయ, ఏరియా స్టోర్, ఏరియా వర్క్ షాప్, సిహెచ్పి సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంటీన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొనిరావడానికి కృషి చేసిన డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు,డిజియంసివిల్‌రవికుమార్‌లనుప్రత్యేకఅభినందించారు.అనంతరం ఏరియా అధికారులు, ఉద్యోగులు జియంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, ఏరియాఇంజనీర్‌నరసింహారాజు,డిజియం(పర్సనల్)జీవి.మోహన్‌రావు, డిజియం (సివిల్) రవి కుమార్, డిజియం (సర్వే) బాలాజీ నాయుడు, అధికారులు ధనుంజయ రెడ్డి, మధుబాబు, క్రిస్టఫర్, దిలీప్ కుమార్, మహేష్, నాగేశ్వరరావు,గుర్తింపు సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య,ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల మహాసభ ను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులురేపాకుల శ్రీనివాస్‌పిలుపు

**టేకులపల్లి, నవంబర్ 16,ప్రజాజ్యోతి:**




భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) టేకులపల్లి మండల 7వ మహాసభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు,సిపిఎంకార్యాలయంలోజరిగినసిపిఎంముఖ్యకార్యకర్తలసమావేశంలో ఆయన మాట్లాడుతూ టేకులపల్లి మండల కేంద్రంలో ఆదివారం 17వ తేదీన సిపిఎం మండల మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు సిపిఎం పార్టీ మహాసభలు జరుగుతాయని, ఇప్పటివరకు నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలు, పార్టీ నిర్మాణాన్ని సమీక్షించుకుని ప్రస్తుత పరిస్థితుల్లో రాబోయే మూడు సంవత్సరాలు ఏ అంశాల మీద పనిచేయాలో దిశా నిర్దేశం మహాసభలో తీసుకోవడం జరుగుతుందన్ని వారు తెలిపారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం సీనియర్ నాయకులు భద్రాచలం మాజీ ఎంపీ కామ్రేడ్ మిడియం బాబూరావు,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి క్రిష్ణలు పాల్గొంటారని వారు తెలిపారు.మహాసభలో ప్రజల అనేక సమస్యలకై పోరాటాల రూపకల్పన ప్రణాళికా ద్వారా ముందుకు అడిగేద్దాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు,మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న,కుంజ రమేష్,పూనెం చంద్రశేఖర్,దనసరి వీరాస్వామి,గొగ్గెల బాలకృష్ణ,ఈసం రామకృష్ణ,దనసరి సుదర్శన్,పూనెం సురేష్, చింత శ్రీనివాస్,మాడె చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కెఓసి లో నూతన పిఓ బాధ్యతలు స్వీకరణ

### ★ పిఓను సన్మానించిన ఏఐటియుసి ప్రతినిధి బృందం

### ★ పిఓతో అధికారులు,కార్మికుల పరిచయం కార్యక్రమం

**టేకులపల్లి, నవంబర్ 16,ప్రజాజ్యోతి:**

ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ గా శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన గోవిందరావును ఏఐటియుసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి,ప్రాజెక్ట్ ఆఫీసర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ మాట్లాడుతూ కేఓసి కార్మికుల సమస్యలు వాటి పరిష్కారానికై నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్ దృష్టికి వారు తీసుకువెళ్లారు. ఉత్పత్తి రక్షణకు సంబంధించిన వివరాలు తెలుపుతూ గుర్తింపు సంఘంగా సమస్యల పరిష్కారంలో కంపెనీ, యూనియన్ కలిసి,మెలిసి ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నాయకులు తెలిపిన విషయలపై సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రాజెక్ట్ ఆఫీసర్ తెలిపారు. కేఓసి ఫిట్ కమిటీతో ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. బ్రాంచ్ సహాయక కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్ , సంజీవ చారి,గుగులోత్ కృష్ణ, ఫిట్ సహాయ కార్యదర్శి షేక్ సర్వర్,ప్లాస్టింగ్ సెక్షన్ ఇంచార్జి తుమ్మ రాజేశ్వరరావు,షిఫ్ట్ ఇంచార్జిలు సామలశ్రీనివాస్,మహమ్మద్‌షబ్బీర్,దల్‌సింగ్,పెరుగుభాస్కర్,నాగరాజు,భాషబోయిన అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా వైద్యశాలను సందర్శించిన జియం



ఇల్లందు, నవంబర్ 16, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని సింగరేణి వైద్యశాలను శనివారం ఏరియా జియం జాన్ ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోగులతో మాట్లాడి వారికీ అందుతున్న వైద్యంపై వారి నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జియం మాట్లా డుతూ అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే వారితో ఆప్యాయంగా మాట్లాడాలని, వారికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారికీ అందించే వైద్య సేవలలో ఎలాంటి ఇబ్బందులు కలిగిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం (పర్సనల్) జివి. మోహన్‌రావు, డిప్యూటీ మేనేజర్ మహేష్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక మాస వనభోజనాల్లో సాయి ఎక్సెలెంట్ విద్యార్థులు






జూలూరుపాడు, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న సాయి ఎక్సలెంట్ విద్యార్థులు శనివారం స్థానిక మందా పుల్లయ్య మామిడి తోటలో సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఫౌండర్ ఆరబోయిన హుస్సేన్ ను ఉపాధ్యాయులు స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ కలిసి ఘనంగా సత్కరించారు. సాయి ఎక్సలెంట్ స్కూల్ దీనదిన అభివృద్ధి చెందడానికి ప్రధాన కారకుడైన హుస్సేనును సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. కొద్ది మందితో ప్రారంభించిన స్కూల్ ఈరోజు మండల కేంద్రంలోని ఉత్తమ విద్యను అందించే ప్రైవేట్ పాఠశాల గా ఉందని అందుకు చాలా గర్వపడుతున్నామని అన్నారు. ఎంతో మంది పిల్లలను నవోదయ గురుకుల పాఠశాలకు పంపించామని చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించటం వారి నుంచి మంచి ఫలితాలను రాబట్టడం జరుగుతుందని అన్నారు, ప్రతి సంవత్సరం హార్దిక మాసంలో వన భోజనాలను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా కార్తీకమాస వనభోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. సాయి ఎక్సలెంట్ పాఠశాలలో గతంలో టీచర్గా పని చేసిన పూర్ణచంద్రరావుని కూడా ఘనంగా సత్కరించారు.

# గిరిజనేతర పేదలకు సిపిఐ అండగా ఉంటుంది

**సభ్యత్వం చేర్పింపు సకాలంలో పూర్తి చేయాలి**

**గ్రామాల అభివృద్ధికి హామీకి కట్టుబడి పనిచేస్తున్నా**

**కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**




లక్ష్మీదేవిపల్లి నవంబర్ 16 (ప్రజాజ్యోతి): లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల, మైలారం ఏజెన్సీ గ్రామాల నుంచి 50 కుటుంబాలవారు శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు సమక్షంలో సిపిఐలో చేరారు, వీరికి ఎర్ర కండువాకప్పిన అనంతరం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గట్టుమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని మారుమూల ఏజెన్సీ పల్లెలు సిపిఐ పక్షమేనని, అనాదిగా ఏజెన్సీ గిరిజన ప్రజలకు, గిరిజనేతర పేదలకు సిపిఐ అండగా నిలిచి వారి దైనందిన జీవితంలో భాగస్వామ్యమైందని అన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకున్నామని, ప్రజల్లో మమేకమై సేవలందించిన ఫలితంగానే ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ఎన్నికల సమయంలో వచ్చి వెళ్లే రాజకీయపార్టీల నాయకులను ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ పునరుద్ధరణ, చేర్పింపు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని, నియోజకవర్గ పరిధిలో సకాలంలో పూర్తి చేసి జిల్లా కేంద్రానికి అందించాలని, సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీల్లో వసంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి నిర్విరామంగా శ్రమిస్తున్నానను, అనతికాలంలోనే సమస్యలు లేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు. కల్తీ అర్జున్, మేడ్ హనుమంతు, గులాం అజ్జు, గంగారావు సురేష్, బాండ కృష్ణ, బాడిశ రవి తదితరుల నేతృత్వంలో 50 కుటుంబాల వారు సిపిఐలో చేరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చంద్రగిరి శ్రీనివాస రావు, సలిగంటి శ్రీనివాస్, దీటి లక్ష్మీ పతి, దారా శ్రీనివా స్, కుంజా రాంబాబు, జోగా రాం బా బు, కారం జనార్దన్, దేవరగట్ల రాం బా బు, దేరం గుల సత్యం, చక్రపాణి, శ్రీ రాంరెడ్డి, కంటెం రాజశేఖర్, కోడి లిం గయ్య, వంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# భారస సమావేశాన్ని జయప్రదం చేయండి..

**మానే రామకృష్ణ**

భద్రాచలం టౌన్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) నవంబర్ 27న జరిగే భారస జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని, భద్రాద్రి పట్టణం గులాబీమయం అవ్వాలని బి ఆర్ యస్ పార్టీ నియోజక మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ పిలుపు నిచ్చారు. మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు మోటార్ సైకిల్ ర్యాలీతో భద్రాచలం పట్టణం గులాబీమయం అవ్వాలని, పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు పక్క రాష్ట్రాల ప్రచారం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు అయ్యేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని మానే తెలిపారు. 27 న జరిగితే సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు మహబూబాద్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, జిల్లా పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ నాయకులు తాండ్ర వెంకటరమణ, చర్ల దుమ్ముగూడెం మండల పార్టీ కన్వీనర్లు దొడ్డి తాతా రావు, కనితి రాముడు లు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్, రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు బత్తుల నరసింహులు, కోలరాజు, అయినాల రామకృష్ణ, అంబటికర్ర కృష్ణ, ఏడుకొండలు, బాడిస నాగరాజు, కీసర యువరాజు, కాపుల సూరిబాబు, బద్ది బాబి, ఆకోజు పృధ్వి, రాసాల శివ, డానియల్ ప్రదీప్, రవి వర్మ, ఇమంది నాగేశ్వరరావు, రాజుదేవర నాగరాజు, మహిళా నాయకులు ప్రియాంక, గౌస్య, ఇమామ్ కాసిం, బాబు, నాని, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్య తన సమస్యగా అభివృద్ధి ధ్యేయం

**తన ఊపిరిగా భావించిన రేగా కాంతారావును విమర్శిస్తే సహించేదే లేదు**

**BRS పార్టీ అశ్వాపురం మండలం యూత్ ప్రెసిడెంట్....గద్దల రామకృష్ణ**



అశ్వాపురం, నవంబర్ 16, ప్రజా జ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి వందల కోట్ల అభివృద్ధి పనులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన నాయకుడు పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు. అశ్వాపురంలో రెండు కోట్ల రూపాయల తో డ్రెయినేజీ, మొండి కుంట గ్రామంలో కోటి న్నర రూపాయల తో మెయిన్ రోడ్డుకు రెండు వైపులా డ్రెయినేజీ, నెల్లి పాక లో రైతుల సౌకర్యార్థం రాళ్ళ వాగు పై బ్రిడ్జి, గొంది గూడెం ఇసుక వాగు, తుమ్మల చెరువు లోతు వాగు పై కోట్ల రూపాయల తో బ్రిడ్జీలు మంజూరు చేసి గిరిజన గ్రామాల ప్రజల దశాబ్దాల కాలంగా పరిష్కారం కానీ సమస్య ను పరిష్కరించిన ఆదివాసీ ముద్దుబిడ్డ, ఏళ్ళ తరబడి ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములకు పట్టాలు ఇప్పించి, వాటికీ రైతు బందు, రైతు భీమాతో పాటు వ్యవసాయం కూ, బ్యాంక్ లోన్ల వసతి కల్పించిన మన్యం వీరుడు.., మండలం లో నవోదయ విధ్యాలయం మంజూరు ప్రతిపాదనలు పూర్తి, ఇట్టిదానికి రెండు కోట్ల రూపాయల రహదారి మంజూరు..పామాయిల్ ఫ్యాక్టరీ కి స్థలం సేకరణ,, అశ్వాపురం మండలంలో దాదాపు 200 సిసి రోడ్లు నిర్మాణం. అశ్వాపురం నుండి గొంది గూడెం మీదుగా ముండిగుంటకు రహదారి ఏర్పాటు, చేసిన నాయకుడు రేగా...కాంగ్రెస్ వంద రోజుల్లో చేస్తా అన్న ఆరు గ్యారంటీల తో పాటు, 420 హామీలను నెరవేర్చలేక..సంవత్సరం గడుస్తున్న...వాటిని ప్రజల్లో నుండి తప్పుదారి పట్టించడం కోసం...ప్రతిపక్షాలపై తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారు. ఇక్కడైనా అధికారులు పార్టీ వాళ్లు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అని అనవసరంగా అభివృద్ధి చేసిన రేగ కాంతారావు పైతప్పుడు ప్రచారం మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# సత్తుపల్లి సి ఎస్ పి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఏరియా జిఎం కు వినతి పత్రం

*కొత్తగూడెం సింగరేణి నవంబర్ 16ప్రజా జ్యోతి*



సత్తుపల్లి సమంత సి ఎస్ పి నందు హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో శనివారం గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ గెట్ మీటింగ్ లో నాయకులు మాట్లాడు తూ సమంత ప్రాజెక్టునందుగల మాట్లాడారు. ఉత్పత్తి ఉత్పాదకథ లో అగ్రస్థానంలో నిలిచిన కొత్తగూడెం ఏరియా. సమంతా లో పనిచేసే కార్మి కులకు కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదన్నారు.గత 12 సంవత్సరాల నుండి సమస్యలు గాలికి వదిలేసిన సంఘాలు గని కార్మికుల సమస్యల పై ఎనలేని ప్రేమ ఉన్నట్టు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.గు ర్తింపు సంఘం ప్రాతినిధ్య సంఘమని గొప్పలు చెప్పుకునే కున్నారే కానీ ఏ రోజు కూడా కార్మిక పక్షాన లేరని మంది పడ్డారు. ఆ సంఘ నాయకులు మాయమాటలకు కార్మికులను మరో సారి మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.వందల కొద్ది బొగ్గు రవాణా చేసే సీఎస్పీ లో పనిచేసే కార్మికులకు డస్ట్ మాస్కులు అందుబా టులో ఉంచకపోవడం బాధాకరమ న్నారు. కార్మికుల సమస్యలను చూడ డానికి వెల్ఫేర్ సెక్షన్ లేకపోవడం తెలి పారు.కార్మికుల కోసం సరిపడా టాయిలెట్ లేకపోవడం బైక్ స్టాండ్ రెస్ట్ స్టేషన్ లు కార్మికులు ఇబ్బందు లకు గురవుతున్నారని సూచిం చారు.అల్పాహారం లో నాణ్యతలే కుండా వడ్డించడం కార్మికులకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. త్వరితగతిన సమస్యలను పూర్తి చేయాలని కార్మికు లను ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సమంత ప్రాజెక్ట్ డివై ఎస్,ఏరియా జన రల్ మేనేజర్ శాలెం రాజు దృష్టికి తీసు కువెళ్లి మెమొరండం అందించడం జరి గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్ గారు వర్కింగ్ ప్రెసి డెంట్ కృష్ణ ప్రసాద్ హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనే యులు బ్రాంచ్ సెక్రెటరీ ఆసిఫ్ సత్తుపల్లి ఏరియా ఇన్చార్జ్ శ్రీనివాస్ ఏరియా బ్రాంచ్ ట్రెజరర్ అజ్గర్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గోద రమేష్ సమంత పిట్ సెక్రెటరీ కాక నరసింహారావు అసి స్టెంట్ ఫీట్ సెక్రెటరీ మహేష్ బ్రాంచ్ నాయకులు కొత్తగూడెం ఏరియా సి ఎస్ పి ఫిట్ సెక్రటరీ పూర్ణచంద్రరావు బ్రాంచ్ నాయకులు జాన్ ప్రభాకర్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్





*టేకులపల్లి, నవంబర్ 16,ప్రజాజ్యోతి:*

టేకులపల్లి మండలంలోని ఉపరితల గని నుంచి నిత్యం వందలాది లారీలు తిరుగు తున్నాయని వాటి నుంచి వచ్చే దుమ్ము ధూళి తో ఇబ్బందులు పడుతున్నామని దాస్తాండ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. టేకులపల్లి మండలంలోని దాస్ తండా గ్రామస్తులు బొగ్గు లారీలను నిలిపి శనివారం రాత్రి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా దాసుతండా గ్రామస్తులు మాట్లాడుతూ టేకులపల్లి నుంచి కోయ గూడెం ఓసికి వెళ్లే దారిలో దాసుతండా,రేగులతండా మధ్య మరమ్మత్తులు చేపట్టి మధ్యలోనే నిలిపివేశారని గ్రామస్తులు ఆరోపించారు .దీంతో గ్రామస్తులు దుమ్ము ధూళితో అనారోగ్యం బారిన పడుతున్నామని ఆందోళనకు దిగారు. దుమ్ము,ధూ ళితో వస్తున్న బొగ్గు లారీలను ఆపిన ఆపకుండా అధికారులు, మరి కొందరు కలిసి భయాందోళనకు గురి చేస్తున్నారు అని ఆరోపించారు.నిత్యం బొగ్గు లారీలతో అవ స్థలు పడుతున్నామని ఇంట్లోకి దుమ్ము వస్తుందని పట్టించుకునే వారే లేరని ఆవేద న వ్యక్తం చేశారు. ట్యాంకర్ తో మూడు పూటల నీళ్లను పిచికారి చేస్తున్నామని చెప్పి నాలుగు రోజుల ముచ్చటగా చేశారని వివరించారు. సింగరేణి సంస్థ రూ. కోట్లలో ఆదాయం ఉన్న ఎటువంటి అభివృద్ధి చేయట్లేదని విమర్శించారు. సింగరేణి అధి కారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# భద్రాద్రి రామయ్యకు సువర్ణ తులసి అర్చన

*భద్రాచలం టౌన్, నవంబర్ 16 ( ప్రజాజ్యోతి )*





శ్రీసీతారామచంద్రస్వామివారి దేవ స్థానంలో శనివారం స్వామివారికి సువర్ణతులసిఅర్చననిర్వహించారు. ముందుగా అర్చకులు ఆలయ తలు పులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిత్య బలిహ రణం, అభిషేకం తదితర నిత్య పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం బేడా మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్యకల్యాణాన్ని వైభ వంగా నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా చిత్రకూట మండపంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు పాల్గొన్నారు.శ్రీ సీతారా మచంద్రస్వామి దేవస్థానం యొక్క ఉపాలయమైన అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వే శ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం బ్రహ్మశ్రీ సన్యాసి శర్మ చే కార్తీక పురాణ ప్రవచనం, లలితా సహస్రనామ పారాయణం, భక్తి సంగీతం అనంతరం కూచి పూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

*టేకులపల్లి, నవంబర్ 16,ప్రజాజ్యోతి:*

మండలంలోని తడికలపూడి గ్రామంలోని నారపోగు రామయ్య తాళం వేసిన ఇంట్లో చోరీ చేశారు. టేకులపల్లి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం తడకలపూడి గ్రామానికి చెందిన నారాపోగు రామయ్య తన కూతురుతో కలిసి కొత్తగూడెం వెళ్లి వచ్చేసరికి ఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 18 గ్రాముల బంగారం, 40 వేల రూపాయలు చోరీ జరిగిందని ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. నారపోగు రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారా అని ఎస్సై తెలిపారు.

# ఎమ్మెల్యే కోరం ఇంట్లో సమగ్ర కుల గణన చేసిన అధికారులు



*టేకులపల్లి, నవంబర్16,ప్రజాజ్యోతి:*

మండలంలోని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంట్లో శనివారం సమగ్ర కుల గణనను అధికారులు చేపట్టారు.టేకులపల్లి మండలంలోని కోయ గూడెం గ్రామంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద టేకులపల్లి తహసిల్దార్ నాగ భవాని ఆధ్వర్యంలో సర్వే సిబ్బంది కోరం కనకయ్య కుటుంబ వివరాలను సేకరించి సర్వే ఫారంలో నమోదు చేశారు.

# సింగరేణి జిఎంకు సమస్యల వినతిపత్రం అందించిన గుర్తింపు సంఘం నేతలు



*కొత్తగూడెం సింగరేణి నవంబర్ 16ప్రజా జ్యోతి:*

సింగరేణి ఆస్పత్రి, కార్మికవాదాలకు సంబందించిన పలు సమయాలతో కూడిన వినతిపత్రాన్ని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ (ఏఐటీయూసీ) ప్రతినిధి బృందం శనివారం ఏరియా జనరల్ మేనేజర్ సేలం రాజుకు అందించారు. యూనియన్ కేంద్రకమిటీ కార్యదర్శి వంగ వెంకట్ ,కొత్తగూడెం ఏరియా కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు, కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మెమొ రాండం రూపంలో జిఎంకు అందించామని తెలిపారు. ప్రధానంగా రుద్రం పూర్ సింగరేణి ఆస్పత్రిలో వారానికి కనీసం మూడు రోజులు మహిళా నర్సుకు విధులు కేటాయించాలని, రెండో షిఫ్టు, మూడు షిఫ్టులో వార్డుబాయిని నియ మించి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరామ న్నారు. రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండులో, అదేవిధంగా రామవరం సాధన గ్రౌండులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతోపాటు రామవరం కమ్యూనిటీ హాల్లో ఏసీ సౌకర్యం కల్పించాలని కోరామన్నారు. రామవరం చమన్లో పిల్లలకు ఆటవస్తువులు సమకూర్చాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలనీ కోరామని, తమ విజ్ఞప్తులపై జీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో యూనియన్ నాయకులు జె గట్టయ్య, హుమాయూన్, మల్లయ్య, సౌజన్య, కమల్ తదితరులు వున్నారు.

# గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టివేత

*ఇల్లందు, నవంబర్ 16, ప్రజాజ్యోతి:*

ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకేట్లను స్వాధీనం చేసుకోని ఒకరిపై కేసు నమోదు చేసినట్టు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొత్త బస్టాండ్ సమీపంలోని శ్రీ లక్ష్మీ గణ పతి కిరాణా షాపులో గుట్కాలు విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ తనిఖీలో ఆర్ఆర్ 42 టొబాకో ప్యాకెట్లు, హాయ్ తోబాకో 14 ప్యాకెట్లు, అంబర్లు 5 ప్యాకెట్లు, విమల పాన్ మసాలా 10 ప్యాకెట్లు, జెకె టొబాకో ప్యాకెట్లు 110, విప్ టొబాకో 10 ప్యాకెట్లు, పాన్ బహార్ గుట్కా 9 బాక్సులు, వి1 గుట్కా 15 ప్యాకెట్లు ఉన్నట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. షాపు యజమాని గుగులోతు శంకర్ ను అదుపులోని తీసుకోని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్ లను విక్రయాలు, రవాణా చేసిన పో లీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.



# సింహ గర్జన సభను జయప్రదం చేయండి



**భద్రాచలం టౌన్, నవంబర్ 16(ప్రజాజ్యోతి )**

డిసెంబర్ ఒకటవ తేదీన హైదారాబాద్ జింఖన గ్రౌండ్ లో జరగబోవు మాలల సింహ గర్జన ఆత్మ గౌరవ సభ పోస్టర్ ని భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పౌల్ రాజ్ మాట్లాడుతూ డిసెంబర్ ఒకటవ తేదిన జరగుతున్న మాలల సింహగర్జన సభకు మాలలు జిల్లా నుంచి అత్యధికంగా ఉవ్వెత్తున తరలిరావాలని, మాలలను చిన్న చూపు చూస్తున్న వారికి మన సత్తా చూపించాలి అని దానికి మాలలంతా కదిలి రావాలని, డిసెంబర్ ఒకటవ తేదీన మాలలు రాష్ట్ర నలుమూలల నుంచి వెళ్ళి హైద్రాబాద్ ను స్తంభింప చేయాలని, అదేవిధంగా రిజర్వేషన్ వాడుకొని తెలంగాణ రాష్ట్రం లో వున్న మాల ఎంఎల్యే లు అందరూ తప్పక పాల్గొని మన జాతి ఐకమత్యాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముంపు మండలాల ఇంచార్జ్ దేగల వంశీ, భద్రాచలం పట్టణ అధ్యక్షుడు దేగల శివ, ఎటపాక అధ్యక్షులు పద్మారావు, పుట్టి శ్రీను, మోతుకురి కృష్ణ, మైసా వంశీ ,రాము వెంకటేశ్, చంద్రం, వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వెలికి తీత లో పాత్రికేయుల కృషి ఎనలేనిది



**చంద్రుగొండ, నవంబర్ 16( ప్రజా జ్యోతి ):**

సమాజంలో పాత్రికేయుల కృషి ఎనలేనిదని సమస్యల వెలికితీతలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ వాటిని ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళటంలో ముందు వరుసలో ఉంటారని సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి ,భోజ్యానాయక్ అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పాత్రికేయుల దినోత్సవం లో భాగంగా పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి, నల్లమోతు వెంకటరమణ, తుమ్మల పల్లి సురేష్ ,సారేపల్లి శేఖర్, బోర్ర సురేష్ ,ఫజల్ భక్ష్ ,కేశ బోయిన నరసింహా రావు, బడుగు శంకర్ ,సయ్యద్ అన్వర్ ,చాపలమడుగు లక్ష్మణ్, ఆలకుంట రామదాసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలను తొలగించడం అన్యాయం

### అటవీ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారు... నిర్వాసిత గిరిజనులు



**అశ్వారావు పేట, నవంబర్ 16, ప్రజాజ్యోతి:**

నిలువు నీడ కోసం గిరిజనులు నిర్మించుకున్న గుడిసెలను తొలగించడం అన్యాయమని గుడిసెలు నిర్మించుకుంటున్న తమలాంటి వారిపై అటవీ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని గిరిజనులు మండిపడుతున్నారు.. మండలంలోని తిరుమల కుంట ఫారెస్ట్ సెక్షన్ మామిళ్లవారిగూడెం బీట్ పరిధిలో వినాయకపురం సమీపంలోని ఎర్రగుంటపల్లి వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం నాలుగు ఎకరాల అటవీ భూములో సుమారు 100 గిరిజన కుటుంబాలు తాత్కాలికంగా గుడిసెలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ భూమిపై గత రెండు సంవత్సరాలుగా గిరిజనులకు అటవీ అధికారులకు వివాదం నడుస్తుండగా వారు నిర్మించడంతో దమ్మపేట అశ్వారావుపేట రేంజర్లు మురళి, కరుణాకర్ చారి తమ సిబ్బంది 80 మందితో గిరిజనులు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుడిసెలతో పూర్తిగా తొలగించారు. అటవీ అధికారుల చర్యకు మండిపడ్డ గిరిజనులు వినాయకపురం మామిళ్ల వారి గూడెం ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై జయంతి రాజు ఘటన స్థలానికి చేరుకొని ధర్నా చేస్తున్న గిరిజనులకు నచ్చజెప్పి ధర్నాను నిర్మింపజేశారు. అయినప్పటికీ గిరిజనులు తాము ఏర్పాటు చేసుకున్న భూమి లోనే సుమారు ఎనిమిది గంటలకు పైగా కూర్చుని ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిరసన తెలిపారు. గుడిసెల నిర్మాణ క్రమంలో అదుపులోకి తీసుకున్న 5గురు గిరిజనులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇళ్ళ స్థలాల సమస్యను రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని ఫారెస్ట్ అధికారులు గిరిజనులతో మాట్లాడడంతో తాత్కాలికంగా వారు ఆ భూమిని వదిలి వెళ్లారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాలను ఆహ్వానించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే

**పాల్వంచ, నవంబర్ 16, (ప్రజాజ్యోతి ):**

ఈ నెల 18 తేదీ నుండి 20 తేదీ వరకు అన్నపురెడ్డిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించే రాజ్యస్థరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన 2024-25 (జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు )అశ్వారావుపేట పేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ను హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. శనివారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహానికి ఎం.ఎల్.ఏ జారె వచ్చి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల ఎమ్మెల్యే జారేను శాలువా, బొకేలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. ఎమ్మెల్యే జారే

### ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి సన్మానం





**అశ్వారావు పేట, నవంబర్ 16, ప్రజాజ్యోతి:**

పాత్రికేయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం అశ్వారావు పేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆయన ఘనంగా సన్మానించారు. దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత గౌరవ అధ్యక్షులు తోకల హరీష్ గుప్తా, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గా నూతనంగా ఎన్నికైన తిరుమలశెట్టి అప్పారావు, షేక్ వలిపాషా, ఉపాధ్యక్షులు యండి ముజాఫర్ ఖాన్ కోశాధికారి శీమకుర్తి రవికిరణ్, సహాయ కార్యదర్శి కేసు పాక నరసింహారావు లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు తదితర విషయాలలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పాశం రామారావు, శీమకుర్తి శ్రీనివాస రావు మాసాబత్తుల రాము, షేక్ మౌలాలి, మడిపల్లి వెంకటేశ్వరరావు, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, వలపర్ల శివ, బండి సురేష్, పల్లెల వెంకటేశ్వరరావు, కంభంపాటి భాస్కర్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన సాత్విక్

### "పెద్దలమాట చద్దిమూట" కథకు అత్యుత్తమ శ్రేణి బహుమతి

### హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు

**అశ్వారావు పేట, నవంబర్ 16, ప్రజాజ్యోతి:**

అశ్వారావుపేటకు చెందిన సిద్ధాంతపు సాత్విక్ సాయికుమారాచార్యులు బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణా సారస్వత పరిషత్ హైదరాబాద్ వారు విద్యార్ధులకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కథల పోటీలలో సత్త చాటారు. సిద్ధాంతపు సాత్విక్ సాయికుమారాచార్యులు వ్రాసిన "పెద్దలమాట చద్దిమూట" కథకు అత్యుత్తమ శ్రేణి బహుమతి లభించింది. ఈ బహుమతిని శుక్రవారం రాత్రి హైదరాబాద్ లో సారస్వతపరిషత్ కు చెందిన దేవులపల్లి రామానుజ రావు ఆడిటోరియం లో జరిగిన బాలల సాంస్కృతికోత్సవంలో పరిషత్ కార్యదర్శి డా.జుర్రు చెన్నయ్య అందించారు. నగదు పురస్కారం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం లతో సత్కరించారు. ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి 327 మంది విద్యార్ధులు వ్రాసిన కథలు రాగా సాత్విక్ కథకు అత్యుత్తమ శ్రేణి బహుమతి లభించడం విశేషం. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐ.ఎ.యస్ అధికారి, తెలం గాణా ప్రభుత్వ పూర్వ సలహాదారులు డా.కె.వి. రమణాచారి, శాంతాబయోటిక్స్ అధినేత పద్మభూషణ్ డా.కె.ఐ.వరప్రసాద్ రెడ్డి, పరిషత్ అధ్యక్షులు డా. ఎల్లూరి శివారెడ్డి, బాల సాహితీవేత్త గరిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు. సా త్విక్ కు ఈ బహు మతి లభించడం పట్ల మండల ప్రజలు, ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు, తదితరులు హర్షం వెలిబుచ్చారు.

